స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వేంకటేశ్వరస్వామికి మాజీ మంత్రి పూజలు

పాలమూరు, జూలై 8: మహబూబ్‌నగర్‌లోని కాటన్‌మిల్ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మూడా మాజీ చైర్మన్ వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 8: ఉమ్మడి జిల్లాలోని సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తున్నట్లు ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను సీఎం ముందు ఉంచుతామని వెల్లడించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కలెక్టరేట్‌లో జరిగే సమావేశంలో పాలమూర్-రంగారెడ్డి ప్రాజె క్టు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కళాశాల వం టి పలు సమస్యలు సీఎంతో చర్చిస్తామన్నారు. అనంతరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం ఏఎస్ఎన్ గార్డెన్‌లో ఉంటుందని వివరించారు. పాలమూరు అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణ తమతో కలిసి రావాలని ఎమ్మెల్యేలు సూచించారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

భూత్పూర్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర/భూత్పూర్/హన్వాడ/ధన్వాడ/మక్తల్, జూలై 9 : మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని దేవరకద్రలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూ త్పూర్‌లోని వైఎ స్సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ధుసూదన్‌రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. హన్వాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి జయంతి నిర్వహించారు. ఈ సం దర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ధన్వాడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సా ర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించా రు. బాలా నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. మక్త ల్‌లోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసం లో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

లా, ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నేత భరత్‌బాబు

పాలమూరు, జూలై 8: పాలమూరు విశ్వవిద్యాలయంలో లా, ఇంజినీరింగ్ తరగతుల ప్రారంభానికి జీవో ఇవ్వాలని బీఆర్ఎస్వీ పీయూ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు అన్నారు. సోమవారం పీయూలో బీఆర్ఎస్వీ, పీయూ, జేఏసీ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇవే కోర్సులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేశామన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా సమీక్ష సమావేశానికి వస్తున్న సందర్భంగా ఇంజినీరింగ్, లా కళాశాల ప్రారంభోత్సవానికి జీవోపై, పీయూకు రావాల్సిన రూ.5కోట్ల పెండింగ్ బిల్లులు విడుదలపై డిమాండ్ చేస్తామన్నారు. అలాగే సెల్ఫ్ ఫైనాన్స్ కింద నడుస్తున్న కోర్సులను రద్దుచేసి రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామ్, దేవ్, జగదీశ్, రఘు, హరి, దివాకర్ పాల్గొన్నారు.

పీయూ వీసీగా ఎస్సీలకు అవకాశమివ్వాలి

పాలమూరు, జూలై 8 : పీయూకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీసీని నియమించాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ మాదిగ కోరారు. పీయూలో సోమవారం పీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు మీసాల గణేశ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సీఎంకు జిల్లా సమస్యలతో స్వాగతం పలుకుతుందన్నారు. కార్యక్రమంలో పీయూ ఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి మహానందిమాదిగ, ప్రధాన కార్యదర్శి నరసింహ, కార్యదర్శులు కృష్ణమోహన్, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, NAYEEMUNNISA BEGUM, W/o MOHAMMED ABID HUSSAIN, R/o H.No.11-49 Station Road, Ganesh Colony, Kothakotta, Wanaparthy Dist, My old name is NAYEEMUNNISA, I have changed Name as NAYEEMUNNISA BEGUM, W/o MOHAMMED ABID HUSSAIN.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- మొక్కలు నాటిన నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- ఘనంగా వన మహోత్సవం

పీయూలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎంబీఏ, ఎన్ఎస్ విభాగాధిపతులు అర్జున్‌కుమార్, నాగసుధ

నారాయణపేట రూరల్, జూలై 8: మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పక్‌పల్లి మెడికల్ కళాశాల దగ్గర వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామగ్రామాన వనమహోత్సవంలో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రాజేశ్వరి, ఎంపీడీవో బాలాజీతోపాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిమొక్కనూ సంరక్షించాలి : ఎమ్మెల్యే

భూత్పూర్, జూలై 8 : చెట్లు ఉంటేనే మానవజాతి మనుగడ ఉంటుందని, అందుకే ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. సోమవారం భూత్పూర్ మున్సిపాలిటీలోని 7వ వార్డులో, మండలంలోని తాటిపత్రిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకరాచారి, ఏడీఏ యశ్వంత్‌రావు, ఏపీవో మురళీధర్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, గఫార్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

పాలమూరు, జూలై 8: పాలమూరు విశ్వవిద్యాలయంలో సోమవారం ఎంబీఏ విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్-9 ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కె నామ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.అర్జున్‌కుమార్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే కాలానికి ప్రాణవాయువు అందించాలంటే ప్రతిఒక్కరూ ఇలాంటి మొక్కలు నాటాలని అన్నారు. ప్రతిఒక్కరూ వారానికి ఓ మొక్కను నాటేలా చూడాలని, ఈ వర్షాకాలంలో నాటే ప్రయత్నం చేయాల ని అన్నారు. అదేవిధంగా ఈవ్ వన్.. ప్లాంట్ వన్ అనే నినాదాన్ని పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీ ఏ విభాగాధిపతి డా.నాగసుధ, అధ్యాపకులు జావేద్‌ఖాన్, డా.అరుంధతిరెడ్డి, రవీందర్‌గౌడ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఊట్కూర్, జూలై 8: వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పులిమామిడిలో గ్రామస్తులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి అధికారులు మొక్కలు నాటారు. చెట్లను సంరక్షిస్తేనే మానవ మనుగడ కొనసాగుతుందన్నారు. వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, ఉపాధి ఏపీవో సత్యప్రకాశ్ పాల్గొన్నారు.

పిల్లిగుండ్లతండాలో మొక్కలు నాటిన పీడీ

నారాయణపేటరూరల్, జూలై 8: పేట మండల పరిధిలోని పిల్లిగుండ్లతండాలో వనమహోత్సవం కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ రాజేశ్వరి పాల్గొని మొక్కలు నాటారు. ఎంపీడీవో బాలాజీ, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి నీరు పోస్తున్న పేట కలెక్టర్, ఎమ్మెల్యే

అమ్మాయిలు ఉన్నత స్థాయిలో ఉండాలి

- పస్పులలో కేజీబీవీని ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్, జూలై 8: అమ్మాయిల చదువు మధ్యలో నిలిచిపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం కేజీబీవీలను ఏర్పాటు చేసిందని, బాలురతో సమానంగా చదువులో రాణించాలని పాలమూరు ఎంపీ డీ.కే అరుణ, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పస్పుల గ్రామంలో రూ.3.35కోట్ల వ్యయంతో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడే ఇంటర్‌మీడియట్‌తో పాటు ఇంగ్లిష్ మీడియం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ డీ.కే అరుణ, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీసీడీవో పద్మనిళిని, తాసీల్దార్ సునీత, ఎంపీడీవో పావని, మండల ప్రత్యేకాధికారి రాణాప్రతాప్, పాఠశాల ఎస్‌వో రాజ్యలక్ష్మి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అత్తకు స్వాగతం పలికిన కోడలు

అంతకుముందు ఈ కార్యక్రమానికి హాజరైన పాలమూరు ఎంపీ డీకే అరుణకు ఆమె కోడలు స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఒకే ఇంటి ఆడపడుచులు వేర్వేరు పార్టీల నుంచి ప్రజాప్రతినిధులుగా గెలిచి, ఒకే వేదికపై కలుసుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్/మరికల్/ధన్వాడ/నారాయణపేట రూరల్ జూలై 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తుందని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు 250 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సలీం, వరలక్ష్మి, లబ్ధిదారులు ఉన్నారు. మరికల్, ధన్వాడ మండల కేంద్రాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పంపిణీ చేశారు. మరికల్ మండలంలో 57మందికి, ధన్వాడ మండలంలో 113 మందికి అందజేశారు. మరికల్‌లో నిరుద్యోగులు డీఎస్సీని వాయిదా వేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు.

రేవంత్‌కు బుద్ధి చెప్పిన ఓటర్లు

- మక్తల్ కృతజ్ఞతాసభలో ఎంపీ డీకే అరుణ

మక్తల్, జూలై 8 : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఓడించేందుకు స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో తిష్ట వేసినప్పటికీ ప్రజలు బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించారని, కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడిన రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం మక్తల్‌లో బీజేపీ నియోజకవర్గ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర నాయకులు కొండయ్య, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డితోపాటు కార్యకర్తలు భారీ గజమాలతో ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కర్నె స్వామి, మున్సిపల్ చైర్మన్ పావని, వైస్ చైర్మన్ అఖిల, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసన్న, కర్నె లక్ష్మి, చీరాల సత్యనారాయణ, కల్లూరి కౌసల్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు బలరాం రెడ్డి, రామలింగప్ప, రంగప్ప, నాయకులు సోమశేఖర్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, నాగప్ప, ఈసారి నాగప్ప, మంజునాథ్ ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 8 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ పర్యటనలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్పీ జానకి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హెలీప్యాడ్, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం, అధికారులతో సమీక్షా సమావేశ మందిరం తదితర ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు ఉన్నారు.

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

మహబూబ్‌నగర్, జూలై 8 : నేడు సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏఎస్ఎన్ గార్డెన్‌లో బందోబస్తు సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ ఏఎస్పీ సురేశ్ కుమార్, డీసీఆర్‌బీ డిఎస్పీ రమణా రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు పెండింగ్‌లో ఉంచరాదు

నారాయణపేట, జూలై 8: ప్రజావాణిలో ప్రజలు అందించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచరాదని డీఎస్పీ లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆరుగురు తమ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను నేరుగా స్వీకరించిన డీఎస్పీ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సీఐ, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

నవాబ్‌పేట, జూలై 8: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఎంఈవో రాజునాయక్ పేర్కొన్నారు. మండలంలోని లోకిరేవు పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన బ్యాగులు, నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ జీహెచ్ఎం వెంకట్‌రెడ్డి, హెచ్ఎం ప్రకాశ్ పాల్గొన్నారు.

రంగనాయకస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జూలై 8: జడ్చర్ల పెద్దగుట్టపై గల రంగనాయకస్వామి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. పెద్దగుట్టపై ఆలయ కోనేరును మూసివేసిన విషయం తెలుసుకున్న ఆయన సోమవారం ఆలయాన్ని, కోనేరును మూసివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోనేరు మూసివేతకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపామన్నారు. ఈ ఘటనపై స్థానికంగా ఉన్నవారు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం బాధాకరమన్నారు. తనకు తెలిసిన వెంటనే ఫిర్యాదు చేశానన్నారు. త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేసి దేవాలయాన్ని అభివృద్ధి చేయిస్తానన్నారు. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ వస్తున్నారని జడ్చర్ల అభివృద్ధికి సంబంధించి రూ.75కోట్ల అభివృద్ధి పనుల మంజూరుకు వినతి ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో శివకుమార్, బూర్లవెంకటయ్య, నిత్యానందం, వెంకటేశం, అయ్యన్న, మీన్హాజోద్దిన్, కౌన్సిలర్లు, రాజు, చైతన్య, శ్యాం ఉన్నారు.

ప్రతి జర్నలిస్టుకు ఇల్లు, హెల్త్‌కార్డు ఇవ్వాలి

మహబూబ్‌నగర్, జూలై 8: రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వడంతోపాటు, హెల్త్‌కార్డుతో ఉచిత వైద్య ఆరోగ్యసదుపాయం కల్పించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఫెడరేషన్ జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పోరాటం తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా హామీలు ఇవ్వడమే తప్పా ఆచరణలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ అమలుచేయాలని, ఇతర డిమాండ్ల పరిష్కారానికి, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఐక్యకార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, కౌన్సిల్ సభ్యుడు ఉమామహేశ్వర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి శ్రీనివాస్, వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ, కార్యదర్శి గోపాల్, ప్రధాన కార్యదర్శులు పసుపుల శ్రీనివాస్, ప్రభాకర్, దిలీప్ పాల్గొన్నారు.

బ్యాగ్స్, నోట్‌బుక్స్ పంపిణీ

మూసాపేట(అడ్డాకుల), జూలై 8 : విద్యార్థులకు స్కూల్ బాగ్స్, నోట్ బుక్స్‌ను స్నేహ చికెన్స్ పరిశ్రమను యజమాన్యం సోమవారం అందజేశారు. అడ్డాకుల జెడ్పీహెచ్ఎస్‌తోపాటు ప్రాథమిక పాఠశాలలకు 110 బ్యాగ్స్, 5వేల నోట్ బుక్స్‌ను విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా మూసాపేట మండలంలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు చెందిన 310 బ్యాగ్స్, 5వేల నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్నేహ చికెట్ పరిశ్రమ మేనేజర్ రామేశ్వర్‌రెడ్డితో పాటు పరిశ్రమ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీ స్కాలర్‌షిప్ పథకం ఉపకార వేతనం పొందేందుకు మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర సోమవారం ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 8 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు TELANGANAEPASS.CGG.GOV.IN వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 205లో సంప్రదించాలని కోరారు.



కరుణాకర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూలై 8 : చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ సభ్యుడు కరుణాకర్‌గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం దవాఖానకు వెళ్లి బాధితుని పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరి, మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, జూలై 8: రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం స్పెషన్2024 కింద ఉపకార వేతనాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి ఆర్.ఇందిర తెలిపారు. అర్హులైన మైనార్టీ విద్యార్థులు ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి ఆగస్టు 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి 2024 జూలై 31 వరకు విదేశీ విద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. విద్య, కులం, ఇతర ధ్రువపత్రాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, దరఖాస్తుకు సంబంధించిన హార్డ్ కాపీలను ఆగస్టు 27లోగా కలెక్టరేట్‌లోని మైనార్టీ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

14న జగన్నాథ రథయాత్ర మహోత్సవం

పాలమూరు, జూలై 8: మహబూబ్‌నగర్‌లో జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఈనెల 14న నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు ఎం.యాదిరెడ్డి, రాజమల్లేశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 3 నుంచి 7గంటల వరకు పాలమూరు భక్త బృందం ఆధ్వర్యంలో కీర్తనలు, నృత్యాలు, భజనలు, కోలాటాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దేవరకద్ర, జూలై 8 : గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెంకటాయపల్లిలో గ్రామ పంచాయతీ ఎదుట వారు ఆందోళన నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో శ్రీనివాసులు కార్మికులతో మాట్లాడి వేతనాల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి చెల్లించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం కార్మికులు ఆందోళన విరమించారు.

మానసిక దివ్యాంగులకు చే